హైదరాబాద్ వార్త



## విషాదాన్ని మిగిల్చిన తారకరత్న మరణం



### ఒకటోనెంబర్ కుర్రాడి మృతితో

# నగరంలో విషాదఛాయలు

**ఇక తాత నందమూరి తారకరామారావు అంటే ఆయనకు ఎంతో అభిమానం. అందుకే గుర్తుగానే తన పిల్లలకు తాత పేరు కలిసేలా పెట్టారు. తారకరత్న అలేఖ్యారెడ్డి ప్రేమించి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి ముగ్గురు పిల్లలు. మొదట పాప పుట్టగా నిష్క అని పేరు పెట్టారు. ఆ తర్వాత ఒక పాప, బాబు కవలలు పుట్టారు. వీరికి తనయ్ రామ్, రేయా అని నామకరణం చేశారు. వీరి పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాలు ఎన్‌టిఆర్ (నిష్క, తనయ్‌రామ్, రేయా) రావడం గమనార్హం. తాత ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో ఆయన ఇలా పేర్లు పెట్టారని తారకరత్న సన్నిహితులు చెబుతున్నారు.**

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : సినీ నటుడు నందమూరి తారకరత్న కన్నుమూడయంతో చిత్ర పరిశ్రమతో పాటు నగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పెద్దలంటే గౌరవంతో పాటు, ఇండస్ట్రీలో సౌమ్యుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. గొప్ప కుటుంబంలో పుట్టినా, ఆ దర్పం ఏ కోణంలోనూ కనిపించని సాధారణ ప్రవర్తన కలిగిన నటుడు నందమూరి తారకరత్న. నటుడిగా ఒకేసారి 9 సినిమాలను ప్రారంభించుకున్న హీరోగా చరిత్ర సృష్టించినా. అనువంత కూడా అహంకారం లేని అరుదైన వ్యక్తిత్వం తారకరత్నది. తన కుటుంబం ఎంతో గొప్పది అయినా, ఏమాత్రం గర్వాన్ని తన దరికి చేరనివ్వలేదు అతను. తనను కలవడానికి వచ్చే ఎలాంటి వారైనా, ఒదిగి మాట్లాడే వారు తారకరత్న. సినిమా పరంగా విజయవంతం కాలేకపోయినా, మనిషిగా ఆయన విజేతగా నిలిచారు. తాత, మామయ్య ముఖ్యమంత్రులుగా ఉన్నా, ఎప్పుడూ వారి అధికారాన్ని వాడుకోవాలని చూడని మనిషి ఈ యువతార. అలాంటి నెమ్మదస్తుడు గుండెపోటుతో నెలరోజుల మృత్యువుతో జరిపిన పోరాటంతో నేలకు ఒరిగాడు.

**నేడు మహాప్రస్థానంలో అంత్యక్రియలు..** సోమవారం మహాప్రస్థానంలో తారకరత్న అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కాగా శనివారం రాత్రి బెంగళూరు నుంచి తారకరత్న పార్థివదేహాన్ని నగర శివారు ప్రాంతమైన శంకరపల్లి మండలం, మోకిల గ్రామంలోని తారకతర్న సొంత నివాసానికి తీసుకు వచ్చారు. అక్కడ నుండి సోమవారం ఉదయం 9 గంటలకు ఫిలిం ఛాంబర్‌కు తారకరత్న భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం తీసుకురానున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు తారకరత్న అంత్యక్రియలు నిర్వహిస్తారు.

కల్మషం లేని మనస్తత్వం.. అరమరికలు లేని ప్రవర్తన ఎమ్మెల్యే సాయన్న సొంతం. అందుకే అయనను కంటోన్మెంట్ ప్రజలు **1994** నుంచి ఒక పర్యాయం మినహాయించి **5** సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తూ వచ్చారు. తాను ఎమ్మెల్యే అనే దర్పం ప్రదర్శించని అతి తక్కువ మందిలో సాయన్న ముందుంటారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల కష్టసుఖాల్లో ఆయన పాలుపంచుకునేవారు. తెలుగుదేశం, బిఆర్ఎస్ ఏ పార్టీలో కొనసాగినా, అన్ని వర్గాల వారి ఆదరణ పొందటం ఆయనకే సాధ్యమైంది. ఇప్పుడు కంటోన్మెంట్ ప్రజలకు సాయన్న లాంటి వ్యక్తిత్వం కలిగిన ఎమ్మెల్యేలు దొరకడం మాత్రం కష్టమే.

# వివాదరహితుని నిష్క్రమణ!

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కన్నుమూత * ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం



బేగంపేట ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : గడచిన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న(72) సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం కన్నుమూసారు. గుండె,కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ఈ నెల 16వ తేదీన గుండెనొప్పితో యశోదాలో చేరారు. హృద్రోగ సమస్యలతో పాటు మధుమేహం వ్యాధితో కూడా ఆయన బాధ పడుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. దీంతో ఆయనను ఐసీయూలో ఉంచి చికిత్సను అందించారు. పరిస్థితి విషమించడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే ఆదివారం మద్యాహ్నం గం 1.50నిలకు తుదిశ్వాస విడిచారు. ఆయన్ను బతికించేందుకు ఆస్పత్రి వైద్యులు శత విధాల ప్రయత్నం చేసినప్పటికీ కార్డియాక్ అరెస్ట్‌తో గుండె పనితీరు ఆగి మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కొన్నేళ్ల క్రితమే సాయన్న గుండెకు శస్త్ర చికిత్స చేసారని వారు పేర్కొన్నారు.సాయన్న మృతదేహాన్ని ఆసుపత్రి నుంచి కుటుంబసభ్యులు ఆయన నివాసానికి తరలించారు. సాయన్నకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

**రాజకీయ ప్రస్థానం..** తెలుగుదేశం పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించిన సాయన్న 1994,1999,2004,2014లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.అనంతరం జరిగిన రాష్ట్ర విభజన తో బీఆర్ఎస్‌లో చేరి 2018సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఐదవ సారి ఆయన విజయం సాధించారు.ఆయన హుడా డైరక్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు.2015లో టీటీడీ పాలక మండలి సభ్యుడిగా నియామకం అయ్యారు.వీధిబాలలకు పునరావాసంపై ఏర్పాటు చేసిన హౌస్ కమిటీ ఛైర్మన్ గా ఆయన బాద్యతలు నిర్వర్తించారు.సాయన్న బీఎస్సీ, ఎల్ఎల్‌బీని అభ్యసించారు. వివాద రహితునిగా సాయన్నకు మంచి పేరుంది.కంటోన్మెంట్ అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేసేవాడని నియోజకవర్గం ప్రజలు పేర్కొంటారు.

**ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నేతల సంతాపం**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి వార్త తెల్సుకున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్,ముఠా గోపాల్, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు గజ్జెల నాగేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె క్రిషాంక్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వరరెడ్డి, కంటోన్మెంట్ బోర్డు సభ్యులు,మాజీసభ్యులు పాండు యాదవ్, నళినీ కిరణ్, లోకనాధం, ప్రభాకర్, శ్యాంకుమార్, తదితరులు సాయన్న మృతిపట్ల తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేసారు. సాయన్న మరణం బాధాకరమని ఆయన మృతి నాకు వ్యక్తిగతంగా తీరని లోటు అని మంత్రి తలసాని పేర్కొన్నారు.సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి అని, ఎల్లప్పుడూ ప్రజల సమస్యల కోసం పోరాడేవాడన్నారు. కంటోన్మెంట్ ఏరియాలో చరిత్రలో లేని అభివృద్ధిని ఆయన చేసారని అన్నారు. సాయన్న మృధు స్వభావి,అందరితో స్నేహ పూర్వకంగా ఉండేవారు. డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి తీసుకోవాలని చెప్పినా వినకుండా ప్రజల్లోకి వెళ్లే వారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ సాయన్న మృతి ఎంతో విచారకరమన్నారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఇద్దరం కలిసి తిరిగే వాళ్లం అన్నారు.ఇటీవల ప్రగతి భవన్‌లో 45నిమిషాల పాటు తామిద్దరం మాట్లాడుకున్నట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజల గురించి ఆలోచించేవాడన్నారు. ఆయన అకాల మరణాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సాయన్న తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు.

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రజల సందర్శనార్థం సాయన్న భౌతిక కాయం.. బన్సీలాల్‌పేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు.**

కంటోన్మెంట్ పరిధి ఖార్ఖానా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఉదయం ఎమ్మెల్యే సాయన్న భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలియజేసారు. సోమవారం మధ్యాహ్నం బన్సీలాల్‌పేటలోని శ్మశాన వాటికలో సాయన్న అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## హిందు సామ్రాజాన్ని ఏకం చేసేందుకు చత్రపతి మహారాజ్ అలుపెరుగని పోరాటం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



చత్రపతి మహరాజ్ జయంతిలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: హిందు సామ్రాజాన్ని ఏకం చేసేందుకు చత్రపతి శివాజీ మహారాజ్ అలుపెరుగని పోరాటం చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హిందు వాహిని గోల్నాక డివిజన్ ఆద్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి కిషన్‌రెడ్డి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో హిందు సమాజం ఇప్పుడు ఏకతాటిపై రావాలని పిలుపు నిచ్చారు. చత్రపతి శివాజీ మహారాజ్‌కు సంభందించిన ప్రాంతాలన్నింటిని ప్రధాని నరేంద్రమోది సహకారంతో సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో అభివృద్ధి చేసేందుకు మ్యూజియంల ఏర్పాటు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని కార్యకర్తలు మల్లికార్జున్, వాసు, కుమార్, హరాష్, దేవా, బిజెపీ నాయకులు డా. ఎన్.గౌతమ్ రావు, బి.వెంకట్‌రెడ్డి, ఎం.శ్యామ్‌రావు, మూల రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

**శివాజిని ఆదర్శంగా తీసుకోవాలిః కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**సికింద్రాబాద్..** హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని వారాసిగూడలోని శివాజీ విగ్రహం వద్ద కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, జాతీయ కమిటీ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం యువత శివాజీ ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు బౌద్ధనగర్‌లో ఈటల రాజేందర్ శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణీ, రాచమల్ల కృష్ణమూర్తి, హరి, భాస్కర్‌గిరి, ప్రభుగుప్త, హనుమంత్‌ముదిరాజ్, లావణ్య, అనిత, అనుష, సరోజలు పాల్గొన్నారు.

## అన్ని మతాలను సమానంగా చూసిన శివాజీ

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**గురుద్వార్ వద్ద జరిగిన చత్రపతి శివాజీ జయంతి ర్యాలీలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

యూసుఫ్ గూడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: భారత జాతీ వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వీరుడు చత్రపతి శివాజీ అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ అన్నారు. ఆదివారం అమీర్‌పేట డివిజన్ గురుద్వార్ వద్ద నిర్వహించిన శివాజి జయంతి ర్యాలిలో పాల్గొని ఛత్రపతి శివాజీకి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరాఠా రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ జయంతిని దేశంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. శివాజీ భవానీదేవి భక్తుడైనప్పటికి శివాజీ తనసామ్రాజ్యం లోని అన్ని మతాలను సమానంగా చూసేవాడని, కేవలం గుళ్ళుమాత్రమే కాకుండా ఎన్నో మసీదులు కట్టించాడని తెలిపారు.శివాజీ లౌకిక పాలకుడని,శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి,అన్ని మతాలకు అనుకూలంగా ఉండిఅన్ని మతాల ప్రజలను సమాన గౌరవం కల్పించారని పేర్కొన్నారు.మాస్టర్ స్ట్రాటజిస్‌గా పేరుగాంచిన చత్రపతి శివాజీ మొఘలులపై అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించాడని వివరించారు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తానుచేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.ఈసందర్భంగా మంత్రికి నిర్వాహకులు ఛత్రపతి శివాజీ ప్రతిమను అందజేసి శాలువతో సత్కరించారు.



**ఆదివారం ట్యాంకుబండుపై సండే ఫండేలో పాల్గొన్న సందర్శకులు**

# ఎప్పుడేమయ్యేనో..?

**పాతికేళ్ళకే గుండెకు గండం..!**

**ఒక్కసారిగా కుప్పకూలి చనిపోతున్న వైనం**

**ఆరోగ్యంగానే కనిపిస్తూ కుప్పకూలిపోతున్న వైనం**

**ఛాతీ, కడుపు, తలనొప్పి మాటున అసలు సమస్య**

**పొంచి ఉన్న ప్రమాదం అప్రమత్తత అవసరం**

**మారిన జీవన శైలి, దూమపానం, మాదక ద్రవ్యాల వినియోగం కొంతమంది యువతలో పెరిగిపోయింది. ధూమపానం వల్ల రక్తాన్ని సరఫరా చేసే నాళాలు కుంచించుకుపోయి గుండె నొప్పికి గురవుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఆహార అలవాట్ల కారణంగా చిన్న వయసులోనే గుండె జబ్బులు తలెత్తుతున్నాయి. గుండె రక్త నాళాల్లో పూడికలు (బ్లాక్స్) ఏర్పడి కరోనరీ హార్ట్ డిసీజ్‌కు దారితీస్తోంది. 25 ఏళ్ళ వయసుకే రక్త నాళాల్లో పూడికల కారణంగా గుండె శక్తి సామర్థ్యాలు తగ్గుతున్నాయి. స్టెంట్లు, యాంజియో ప్లాస్టీ చేయించుకునే వారి సంఖ్య పెరుగుతోంది. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక బరువు, కొలెస్ట్రాల్ కారణంగానూ గుండె జబ్బులు పెరుగుతున్నాయి.**

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : గుండెపోటు..హార్ట్ ఎటాక్..కార్డియాక్ అరెస్ట్..కారణమేదైనా నాలుగు పదుల వయసులోనే చాలా మంది ఊపిరి ఆగిపోతోంది. అప్పటి వరకు ఉత్సాహంగా ఉన్న మనిషి ఉన్నట్టుండి కుప్పకూలి, తిరిగి లేవడం లేదు. గతంలో స్థూలకాయులు, కాస్త వయసు పైబడిన వారు గుండెపోటుతో చనిపోతుండేవారు. కానీ ఇప్పుడు చిన్న పిల్లలు కూడా గుండెపోటు కారణంగా ప్రాణాలు వదులుతున్నారు. సన్నగా ఉన్నా, నిత్యం వ్యాయామం చేస్తున్నా సరే గుండె పోటు ముప్పు నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఇటీవల కాలంలో సెలబ్రెటీలు చాలా మంది గుండెపోటుతో చనిపోయారు. గడిచిన 18 నెలల కాలంలోనే ఏడుగురు సెలబ్రెటీలు ఇలా తుదిశ్వాస వదిలారు. అభిమానుల గుండెల్లో విషాదాన్ని నింపివెళ్లిపోయారు. కన్నడ సూపర్‌స్టార్ పునీత్ రాజ్‌కుఆర్ నుంచి శనివారం తుదిశ్వాస వదిలిన నందమూరి తారకరత్న దాకా..ఇలా గుండెపోటుతోనే చనిపోయారు. నందమూరి తారకరత్న కూడా 40 ఏళ్ల వయసులోనే హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జనవరి 27న కుప్పంలో పాదయాత్ర ప్రారంభించగా..మొదటి రోజు తారకరత్న కూడా పాల్గొన్నారు. లోకేశ్‌తో కలిసి నడిచారు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలారు. వెంటనే ఆయనను కుప్పం ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుంచి బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించేందుకు విదేశాల నుంచి నిపుణులను పిలిపించారు. ఆసుపత్రిలో 23 రోజుల చికిత్స తర్వాత శనివారం తారకరత్న కన్నుమూశారు.

కర్ణాటకలోని మడికేరి జిల్లాలో కీర్తన్ అనే బాలుడు ఆరో తరగతి చదువుతున్నాడు.కళ్ల ముందే హుషారుగా ఆడుకున్నక పన్నెండేళ్ల బాలుడు ఒక్కసారిగా గుండెపోటుతో విలవిల్లాడిపోయాడు. తల్లిదండ్రులు వెంటనే ఆస్పత్రికి తరలించినా..పరీక్షించిన వైద్యులు గుండెపోటువల్ల అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు.కీర్తన్‌కు ఇప్పటి వరకు ఎలాంటి అనారోగ్య సమస్య లేదని బంధువులు తెలిపారు. 'రామం తపూర్‌కు చెందిన ఉమామహేశ్వర్ ప్రైవేటు ఉద్యోగి. అయనకు భార్య, ఇద్దరు పిల్లలు, వృద్దులైన తల్లిదం డ్రులు ఉన్నారు. వీరంతా ఉమామహేశ్వర్‌పైనే ఆధారం. ఉదయమే ఆఫీసుకు వెళ్లేందుకు ఆయన ఇంట్లో నుండి బయటకు రాగానే ఛాతిలో నొప్పితో గుండె నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు'..' ఉప్పల్‌కు చెందిన బుర్ర వెంకటేశ్వర్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. పనిలో చాలా చురుకు, ఒక్కసారిగా తల నొప్పి, ఛాతిలో కాస్త నొప్పి అనిపించింది. వైద్యుడి వద్దకు వెళ్ళగా ఈసీజీలో గుండె నొప్పి లక్షణమని తేలింది. వెంటనే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు'..ఇలా పాతికేళ్ళ ప్రాయం.. నిండు యవ్వ నం, రాళ్ల తిన్నా అరిగిపోయే వయసు.. ఉజ్వల భవిష్యత్ ఉన్నవారు.. అలాంటివారు అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్నారు. నొప్పి తీవ్ర స్థాయిలో ఉంటుండటంతో ప్రాణాలు వదులుతున్నారు. కొందరు వ్యాయామం చేస్తూ అస్వస్థతకు గురై, ఆసుపత్రులలో చేరి మృతి చెందిన పలు ఉదంతాలు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇబ్బందిని వెంటనే గుర్తించిన కొందరు ఆసుపత్రిలో చేరి ప్రాణం నిలుపుకుంటున్నారు.

ఛాతిలో ఇబ్బందిగా అనిపిస్తే చాలామంది యువకులు సాధారణమేనని భావిస్తున్నారు. తలనొప్పి వస్తే సొంతంగా మందులు కొనుక్కొని వాడుతున్నారు. కడుపులో నొప్పి వస్తే అసిడిటీ అనుకొని ఇతర వైద్యుల వద్దకు వెళ్తున్నారు. కానీ ఛాతినొప్పిని గుండె సమస్య లక్షణాలని అంచనా వేయలేకపోతున్నారు. దీంతో చికిత్స ఆలస్యమై ప్రాణాపాయ స్థితికి దారితీస్తోందని వైద్యులు చెబుతున్నారు. గుండె నొప్పి ఏ కారణం ఏ లక్షణంతో ఉంటుందో తెలియని పరిస్థితి కూడా దీనికి కారణమని కార్డియాలజిస్టులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కార్డియోవాస్కులర్ జబ్బులు బాగా పెరిగాయి. ముఖ్యంగా మహిళల్లో బాధితుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. చలికాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చలి కాలంలో అప్రమత్తత అవసరమని గుండె వ్యాధి నిపుణులు సూచిస్తున్నారు. గుండె రక్తనాళాల్లో ఒక్కసారిగా విస్ఫోటం జరగడానికి చలికాలంలో అవకాశాలెక్కువ. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు రక్తం చిక్కబడుతుంది. శ్వాస నాళాలు కుదించుకుపోయినట్లే గుండెల్లోని రక్తనాళాలు కూడా ముడుచుకుపోతాయి. రక్తపోటులో మార్పు లు చోటు చేసుకుంటాయి. ఫలితంగా రక్తసరఫరాకోసం గుండె ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది.ఈ నేపథ్యంలో చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచి స్తున్నారు.



ఛాతిలో హఠాత్తుగా నొప్పి రావడమ నేది అత్యంత అరుదుగా జరిగే విషయం. చాలా సంద ర్భాల్లో గుండె నొప్పి మెల్లగా మొదలై ముందుకు, వెనక్కు, పక్కలకు పాకుతూ ఉంటుంది. ఛాతిలో నొప్పి అని చెప్పలేం కానీ ఏదో అసౌకర్యంగా ఉంటుంది. తగ్గిపోతూ, మళ్ళీ వస్తూ ఉండడంతో నిర్లక్ష్యం చేసే ప్రమాదం ఉంది. సాధారణంగా ఛాతి మధ్యలో మొదలైన నొప్పి ఎడమ వైపు వెనక్కు వెళుతూ ఉంటుంది. అప్పుడప్పుడు కుడి వైపు, ఒక్కోసారి రెండు వైపులకీ వ్యాపిస్తూ ఉండవచ్చు. ఇంకొన్ని సందర్భాలలో ఎడమ భుజం నుంచి మణికట్టు వరకు తిరుగుతూ ఉంటుంది.ధూమ పానం, పొగాకు ఉత్పత్తులు తీసుకోవడం వల్ల త్వరగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదముంది. ఇతరులతో పోలిస్తే పొగ తాగేవారిలో గుండెపోటు ముప్పు 10రెట్లు ఎక్కువ. ఇంట్లో ఒకరు ధూమపానం చేస్తే అది కుటుంబ సభ్యులందరికీ గుండెజబ్బు తెచ్చిపెడుతుంది. వైద్యుల వద్దకు వచ్చే గుండె జబ్బుల బాధితుల్లో 30 నుండి 40శాతం యువత ఉంటు న్నారు. డ్రగ్స్ వాడేవారిలో రక్తనాళాలు కుంచించుకుపోయి రక్త ప్రసరణ సరిగా ఉండడంలేదు. కుటుంబంలో తల్లికి 65 ఏళ్ళ వయసులో తండ్రికి 55 ఏళ్ళ వయసులో గుండెనొప్పి వస్తే వారి పిల్లలకు ముప్పు త్వరగా పొంచి ఉంటుంది.

## లింక్ రోడ్డుపై రెయిలింగ్‌కు ఢీకొన్న కారు

**కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం**

బేగంపేట ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : వేగంగా వెళుతున్న కారు అదుపు తప్పి బేగంపేట లోని ఫతేనగర్ లింక్ రోడ్డు కూకట్ నాలాపై ఉన్న రెయిలింగ్‌ను బలంగా ఢీకొంది. ఈ ఘటనతో ఈ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో కొంత సేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.వివరాలిలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం గం 2.15 నిల సమయంలో ఫతేనగర్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళుతున్న టీఎస్ 10 ఈహెచ్ 8186 బేగంపేట చేరుకున్న సమయంలో కూకట్‌పల్లి నాలాపైన ఉన్న రెయిలింగ్‌ను బలంగా ఢీకొంది.దీంతో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ సమయంలో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహన దారులు ఒక్క సారిగా అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. అయితే కారు ప్రమాదానికి గురైన సమయంలో పెద్ద శబ్ధం రావడంతో సమీపంలోని బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ వాసులు ఆ ప్రాంతానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కాకుండా వాహన దారులను పంపించి వేసారు.సమాచారం తెల్సుకున్న బేగంపేట ట్రాఫిక్ పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేసారు.ఈ ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఒక వ్యక్తి ఉన్నట్లు తెలుస్తుంది.అయితే ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు.



**ఫతేనగర్ లింక్ రోడ్డుపై రెయిలింగ్‌కు ఢీకొని ముందు భాగం దెబ్బతిన్న కారు**

## క్యారవ్యాన్ మీద దాడి..

**నటుడు నరేష్ పిఎ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు**

గచ్చిబౌలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఇంటిముందు పార్కు చేసి ఉంచిన క్యారవ్యాన్ మీద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో సినీ నటుడు నరేష్ పిఎ గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశాడు. ఈ పిర్యాదుపై గచ్చిబౌలి పోలీసులు కోర్టు అనుమతి తీసుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గచ్చిబౌలి పరిధిలోని నానక్‌రాంగూడ ఐటి కారిడార్ పరిధిలోని సినీ నటుడు నరేష్ ఇంటి ముందు పార్కు చేసి ఉంచిన క్యారవ్యాన్ మీద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో అద్దం ధ్వంసమైందని నరేష్ పిఎ ఆదివారం గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశాడు. గతంలో సైతం తమ ఇంటి ముందు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారని పిర్యాదుతో గుర్తు చేశారు. కాగా ఈ పిర్యాదును స్వీకరించిన గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసేందుకు కోర్టు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

## తెలంగాణలో సిఎం సాధన కోసం మార్చి 11న 'దళిత గర్జన' సదస్సు

సైఫాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: తెలంగాణలో దళిత సిఎం సాధన కోసం మార్చి 11న హైదరాబాద్‌లో జరిగే 'దళిత గర్జన' సదస్సును విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర పతాధికారుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి దళితుడ్ని ముఖ్యమంత్రిగా చేస్తానని హామీ ఇచ్చి, సిఎం కెసిఆర్ ప్రకటించి దళిత జాతిని నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కెసిఆర్ ప్రారంభించిన బిఆర్ఎస్ వల్ల దళిత జాతికి ఒరిగేది ఏమిలేదన్నారు. దళితుల నిధులను ఈ 9 ఏళ్ళ కాలంలో రెండు లక్షల కోట్ల రూపాయలు దారిమళ్ళించి దోచుకుని బిఆర్ఎస్‌ను జాతీయ స్థాయిలో విస్తరించడానికి ఖర్చుపెడుతున్నారని ఆరోపించారు. తద్వారా ఈ జాతుల ఆర్థియ, సామాజికాభివృద్ధిని అడ్డుకున్న దళిత ద్రోహి కెసిఆర్ అని కృష్ణస్వరూప్ మండిపడారు. కొంతమంది దళిత దళారి ఎమ్మెల్యే, మంత్రుల కెసిఆర్‌ను అభినవ ఎమ్మెల్యే అంటూ మాట్లాడుతూ ఆయనకు రాజకీయ పాలేర్లుగా మారిపోయారని ఆరోపించారు. ఈ దళారి దళిత నేతలు కెసిఆర్‌కు బానిస కుక్కలుగా వ్యవహారించి అంబేద్కర్ వాదానికి ద్రోహం చేయడం అత్యంత సిగ్గు చేటాన్నారు. తెలంగాణ రాష్ట్రం అవిర్భావం తరువాత రెండుమూడు కులాలే లభాపడ్డాయని, మేజార్టి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకత్వంలో దళితలకు సమాజిక న్యాయం జరగదని, రక్షన ఉండదన్నారు. స్వతంత్ర దళిత సిఎం సాధన ద్వారానే ఈ జాతులు విముక్తి చెందుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని అగ్రకుల మనువాద పార్టీలను ఓడించాలని దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని, అంబేద్కర్ వాదులను చట్టసభలకు పంపించాలని కోరారు. అంబేద్కర రచించిన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకురావడానికి తద్వారి దళిత జాతులను బానిసలుగా చేయడానికి మోడీ, కెసిఆర్ ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని ఆరోపించారు. మోదీ, కెసిఆర్ హఠావో దేశ్‌కు బచావో అని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పేరం సతీష్‌కుమార్, దేవునూరి శ్రీనివాస్, చిప్పరి సుబ్బారావు, హర్షల రాజు తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే సాయన్న పార్థివ దేహాన్ని సందర్శించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీ ఖమ్మం పాటి రాంమోహన్ రావ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిడిపి నేతలు ముప్పిడిగోపాల్,నరేశ్,వేణు తదితరులు, ఎమ్మెల్యే సాయన్న పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటిసస్తున్న మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు




తెలంగాణా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు, కార్యక్రమంలో పాల్గొన్న రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి



పికెట్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి తదితరులు



ఛత్రపతి శివాజీకి నివాళులర్పించిన జంపనప్రతాప్



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శాంతిసాయిజన్ శేఖర్




శివాజీ కటౌట్‌కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నేతలు

**చిక్కడపల్లి..** భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లి నెహ్రూనగర్ ప్రాంతంలో స్థానిక బస్తీ సంఘం నాయకులు నాగరాజ్, రమేశ్, విఘ్నేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం రవిచారి మాట్లాడుతూ స్త్రీని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంఘం నేతలు విఘ్నేష్, దేవేందర్, కిషోర్, మల్లేష్, రవి, సన్నీ, ఆంజనేయులు, వెంకటేశ్, మహేష్, శ్రీశైలం, తరుణ్, నరసింహా పాల్గొన్నారు. అంతకుముందు కాషాయ జెండాను రవిచారి ఆవిష్కరించారు.

**మొగల్ రాజులను గడగడలాడించిన ఛత్రపతి శివాజీ : బండ కార్తీక రెడ్డి**

కంటోన్మెంట్.. మరాఠ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి మొగల్ రాజులను గడగడలాడించి కోట్ల భారతీయులకు ధైర్యాన్ని అందించిన గొప్ప వ్యక్తి ఛత్రపతి శివాజీ అని మాజీ ఎంపీ వివేక్, మాజీ గ్రేటర్ మేయర్ బండ కార్తీకరెడ్డి, ఛత్రపతి శివాజీ 393వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం బిజెవైఎం అధికార ప్రతినిధి నసింధునూరి విశ్వషాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు టోపీ శంకర్, రాజ్ మల్లేశ్ పాల్గొన్నారు.

**ఛత్రపతి శివాజీ గొప్ప సాహస వీరుడు**

ఛత్రపతి శివాజీ గొప్ప సాహస వీరుడని,యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఛత్రపతి శివాజీ 393వ జయంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో స్వామి వివేకా నంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, అసోసియేషన్ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, శేఖర్ యాదవ్, క్రిష్ణ, జంపన పవన్, పెరుక మహేందర్, అజిత్ కళ్యాణ్ పాల్గొన్నారు.

**ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించిన బజరంగ్‌దళ్**

నిజాంపేట్.. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరి ధి రాజీవ్‌గృహకల్ప నుంచి లింగపల్లి తుల్జా భవాని మాత ఆలయం వరకు జై శివాజీ మహారాజ్ నినాదాలతో నిర్వహించిన బైక్ ర్యా లీని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ గొప్ప దేశభక్తుడు, హిందూ ధర్మాన్ని కాపాడిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీని ఈ దేశపు యువత ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ పరిరక్షణకై పోరాటం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి సీఐ నరసింహారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ ర్యాలీలో వెంకటేషం,రాము,శ్రీను, నరసింహయాదవ్, మహేష్‌యాదవ్, కేశవ్, వినీత్,సాయి కిరణ్, మాణిక్య ప్రభు, సత్య,పవన్,అనిల్,రాజు కాలనీవాసులు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు**

**నాచారం..** నాచారం శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులఅఉగా గ్రేటర్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్‌కు పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మ రక్షణ సేవా సమితి అధ్యక్షులు ఆవుల అభిషేక్, కోలా శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, శ్రీరాం సత్యనారాయణ, దాసరి కర్ణ, టేకుల పల్లి రామచందర్, కట్టబుచ్చన్న, విఠల్ యాదవ్, చిలుక ఐలేని, మహేష్, ఇప్పల రాజు, మాచర్ల శంకర్, బొడ్డు శివ, నరేష్, పర్శి, నర్సింగ్ రాజు, కృష్ణ, విష్ణు, అర్జున్, శ్రావణ్, భరత్, మంగోలు, విశేష్, లడ్డు, శివ, హరి ప్రసాద్, శ్రీను, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సిపిఐ కార్యాలయంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు**

**సైఫాబాద్..** ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కార్యాలయం ఎదుట ఆయన కౌటౌట్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు ఇటి నర్సింహ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల బ్రహ్మణీయ అధిపత్య శక్తులు శూద్రులకు రాజ్యాలను పాలించే అధికారం లేదని ఒక వర్ణ వ్యవస్థనున ప్రజలపై బలవంతంగా రుద్దారని ఆరోపించారు. దీనిని శివాజీ వ్యతిరేకిస్తూ స్వతంత్రంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసి శూద్రులు కూడా పాలనకు అర్హులేనని రుజువు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్.ఛాయాదేవి, స్టాలిన్, ఎం.నర్సింహా, చంద్రమోహన్‌గౌడ్, కమతం యాదగిరి, మన్నన్, పడాల నళిని, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**బేగంపేట..** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,మేడ్చల్ జిల్లా భాజపా మాజీ ఉపాధ్యక్షులు నెమలి ఆనంద్ అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని యువమోర్చా నాయకులు వినయ్,ప్రమోద్‌ల ఆహ్వానం మేరకు బేగంపేట మాతాజీ నగర్ నుంచి ప్రారంభమైన శోభా యాత్రలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెమలి ఆనంద్ ముందుగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అత్యంత ధైర్య సాహసాలు,విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మాతాజీ నగర్ లో ప్రారంభమైన శోభాయాత్ర బేగంపేట, మయూరిమార్గ్,శ్యాంలాల్ బిల్డింగ్,ప్రకాష్‌నగర్,పాటిగడ్డ వరకు సాగింది. ఈ శోభాయాత్రలో మధు,సాయి, స్వామి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేట..** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం జనరల్ బజార్ లో ఘనంగా జరిగాయి. తెలంగాణా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీస్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో మహారాష్ట్రకు చెందిన బ్యాండ్‌తో అసోసియేషన్ సభ్యులు, మహారాష్ట్రీయులు జై శివాజీ,జైజై శివాజీ మహారాజ్‌కీ అంటూ మహంకాళీ వీధి,సుభాష్ రోడ్, బాటా పాట్ మార్కెట్,మీదుగా మార్కెట్ స్ట్రీట్ లోని శివాజీ విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడు సంవత్సరాల చిన్నారి మైథిలీ శివాజీ మహారాజ్ గురించి చేసిన ప్రసంగం అందరినీ ఉత్తేజితులను చేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సికిం ద్రాబాద్ ప్రాంత అధ్యక్షులు ఆనంద్ పాటిల్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఖ్యాతి పొందిన శివాజీ రాజే భోంస్లే పశ్చిమ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడన్నారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్,మహంకాళీ ఏసీపీ రమేష్,ఇన్స్‌పెక్టర్ కావేటి శ్రీనివాసులు, తెలంగాణా శాఖ అధ్యక్షులు ప్రకాష్ పాటిల్, అసోసియేషన్ కార్యదర్శి సురేష్ బూస్లే, సభ్యులు ప్రవీణ్,విశాల్,నరేష్,అజిత్ అసోసియేషన్ సలహాదారులు జగదీష్ ప్రసాద్ వర్మ,మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించాలి



బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సభలో పాల్గొన్న నాయకులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ తండాలలో మద్యపానాన్ని నిషేధించి, బెల్టు షాపులను వెంటనే ఎత్తివేయాలని నంగారాభేరి, లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమితి జాతీయ అధ్యక్షుడు పుట్టంగండి శ్రీనివాస్ చౌహాన్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ధరావత్ గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజార ఆధ్వర్యంలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల సభ సభ సందర్భంగా 'ఛలో సుందరయ్య విజ్ఞానకేంద్రం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా పూర్వ ఎమ్మెల్సీ రాములు నాయక్ లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు వెంకట్‌నాయక్, శంకర్ నాయక్, తేజో నాయక్, రామ్‌దాస్ నాయక్, రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించారు. సేవాలాల్ మహారాజ్ విశిష్టతను, ప్రాధాన్యత గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్టలోని సేవాలాల్ మహారాజ్ మందిరం, బంజారా భవన్ నిర్మాణం కోసం 5ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. అదే విధంగా సేవాలాల్వమారాజ్ జయంతి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయంలో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గిరిజనులపై పీడీ యాక్ట్ కింద పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ధరావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ బాల్యం నుంచి దేశం మొత్తం తిరిగి లంబాడి జాతిని చైతన్యం చేసిన మహనీయుడు సంత్‌సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. సంప్రదాయాలను, సంస్కృతి ఆచారాలను, కట్టుబాట్లను బలోపేతం చేసి పెద్దపీట వేశారని అన్నారు. గిరిజనులకు రాష్ట్రంలో అన్యాయం జరుగుతుంటే, నిర్లక్ష్యానికి గురవుతుంటే బిఆర్‌ఎస్ పార్టీలో ఉన్న తమ సామాజికవర్గానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారే తప్ప స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ సభలో నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలూనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుశీల, రాష్ట్ర ఇంచార్జ్ అనూ భాయ్, మీర్‌పేట కార్పొరేటర్ నీలా రవినాయక్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పెద్దఎత్తున ర్యాలీగా బ్యాండ్‌వాయిద్యాలతో ఊరేగింపు సుందరయ్య విజ్ఞానకేంద్రం వరకు సాగింది.

# నేటి వాస్తవాలకు తగ్గట్టుగా 'నాటి భారతమే నేటి భారతము' వ్యాస సంపుటి

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



వ్యాససంపుటిని ఆవిష్కరిస్తున్న డా. కె.వి.రమణాచారి, వెంకటరెడ్డి, సుబ్బారావు, వెంకటదాసు, రచయిత రాధాకృష్ణ

నాంపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : రచయిత రాధాకృష్ణ నిరాడంబరుడు, నిగర్వి, నిర్మోహమాటి అని, నాటి భారతమే నేటి భారతము అని చెప్పడంలో గొప్పవిషయం రామాయణ మహాభారత పటాలని వేయడం అద్భుతమని, చరిత్రకారులంతా చూడాల్సిన ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందులోని వ్యాసాలు కూడా పేరుకు వాస్తవాలకు తగ్గట్టున్నాయన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ఈ పుస్తకం పెద్దవాళ్లకే కాదు చిన్నవాళ్లు తప్పక పనికొస్తుందని, గొప్ప సంస్కారాన్ని అందిస్తుందని అన్నారు. నాటి భారతమే నేటి భారతము కాదు రాధాకృష్ణ మాటలు, అక్షరాలే నేటి అక్షరాలుగా వల్లింపబడి ఇప్పటి వ్యవస్థలో నేటి యువత వాటిని ఫాలో అవ్వాలని డా. కె.వి.రమణాచారి కోరుకున్నారు. సాహితీ కౌముది సంస్థ ఆధ్వర్యంలో గుదిబండి వెంకటరెడ్డి సభాధ్యక్షతన, పెద్దూరి వెంకటదాసు సభానిర్వహణలో ఆదివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ ఇంజనీర్ ఉప్పల రాధాకృష్ణ రచించిన నాటి భారతమే నేటి భారతము వ్యాస సంపుటి ఆవిష్కరణ, అంకితోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు పొత్తూరి సుబ్బారావు, టి.సుభాష్‌రెడ్డి, బి.శ్యామ్‌ప్రసాద్, డా. చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ, జనార్దన్, చెన్నారెడ్డి, డా. ప్రభాకర్, రచయిత ఉప్పల రాధాకృష్ణ దంపతులు తదితరులతో కలిసి 'నాటి భారతమే నేటి భారతము వ్యాససంపుటిని ఆవిష్కరించి పలు వ్యాసాలను ఉటంకిస్తూ ప్రసంగించి సమీక్షించినానంతరం డా. చిర్రవూరు శివరామకృష్ణశర్మ దంపతులను ఘనంగా సత్కరించి తొలిప్రతిని అందజేశారు. అనంతరం అతిథులు ప్రసంగించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోని అభివృద్ధే ప్రజల్ని ఇప్పటికీ నడిపిస్తుంది

**కొలను హనుమంతరెడ్డి**



కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణానగర్ చౌరస్తానుండి హాథ్‌సేహాథ్ జోడో పాదయాత్రలో టిపిసిసి ప్రతినిధి కొలను హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంకావడం ద్వారా అభివృద్ధికి దోహదపడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి కొలను హనుమంతరెడ్డిపిలుపునిచ్చారు. ఆదివారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని హాథ్‌సే హాథ్‌జోడో 14వరోజు పాదయాత్ర కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణనగర్ చౌరస్తా, ఎన్‌టిఆర్‌నగర్, సురేందర్‌నగర్, బాల్‌రెడ్డినగర్, సూర్యానగర్, గణేష్‌నగర్, వరకు భారీ కార్యకర్తల సమూహంతో నిర్వహించారు. ఈసందర్భంగా కొలను హనుమంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వహయాంలో ప్రజలకు చేసిన అభివృద్ధిపనులను ప్రజలకు వివరించారు. బిజెపి, బిఆర్‌ఎస్ ప్రభుత్వాల ధంధనీతివల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజలకు మోసపూరిత హామీలతో బిజెపి, బిఆర్‌ఎస్‌పార్టీలు ప్రజలకు తీరని నష్టం, అన్యాయం చేశాయన్నారు. కాంగ్రెస్ హయాం లో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంద్వారా అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో అఖిలభారత దళితసేన అధ్యక్షులు అవిజె జేమ్స్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వఏర్పాటుకు ప్రజలు సిద్ధంకావాలని విజ్ఞప్తిచేశారు. పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దమ్మాని శ్రావణ్‌కుమార్, నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఆనంద్‌రావు, ఏ బ్లాక్ కార్యదర్శి సుదమల్ల బాలయ్య, వార్డు సభ్యులు మహ్మద్ జాకీర్, జెస్సిపాల్, హఫీజ్, ఆగమయ్య, సిద్దయ్య, ఈశ్వర్, బాల్‌రాజ్, సంగమ్మ, వనజ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ చేసిన పోరాటాలు అమోఘం



ఖానాపూర్ గ్రామంలో శివాజి జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న యువకులు, పుర ప్రముఖులు

నార్సింగి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : హిందూ ధర్మ పరిరక్షణకు ఛత్రపతి శివాజీ చేసిన పోరాటాలు అమెఘమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) మహిళా విభాగం ప్రతినిధి మౌనిక పేర్కొన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువత ఖానాపూర్ నుంచి వట్టినాగులపల్లి వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం మౌనిక మాట్లాడుతూ వీర శివాజీ పోరాటాల ఫలితంగానే నేడు మనదేశంలో హిందువులు మిగిలి ఉన్నారని తెలిపారు. పరాయి రాజులు మన ధర్మం, దేశాన్ని నాశనం చేస్తున్న తీరును జిజియాభాయి తన కుమారుడైన శివాజికి తెలుపడం వల్లనే పెద్దయ్యాక హిందూ ధర్మ రక్షణకు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారని వివరించారు. పసి తనం నుంచి తల్లిమాటలు విన్న ఛత్రపతి ధైర్య,సాహసాలకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. హిందువుల పట్ల శ త్రు రాజులు చేస్తున్న మారణ,దారుణ ఖాండను చూసి శివాజి తల్లి జిజియాభాయి చలించిపోయిందన్నారు. తన బిడ్డ శివాజికి పాలుతాగే వయసు నుంచే శత్రువుల అరాచకాలు, వాటిని అణిచివేసే వ్యూహాలను నూరిపోసిందని వివరించారు. నూనూగు మీసాల వయసులోనే శివాజి శత్రు రాజులకు సింహ స్వప్నంలా మారి వరుస విజయాలు సాధించడం ఆరంభించాడని తెలిపారు. శత్రువుల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ, శత్రువులు మన దేశం వైపు కన్నెత్తి చూడడానికే భయపడి పోయేలా శివాజీ పరాక్రమాన్ని ప్రదర్శించారన్నారు. పిల్లలను పసి తనం నుంచి ధైర్యవంతులుగా తీర్చి దిద్దాలని, వారికి అనవసరపు భయాలను నూరిపోయక వాడదని సూచించారు. శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్,ఫిబ్రవరి19 ప్రభాతవార్త: రోడ్డు దాటుతున్న వ్యక్తిని అతివేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అస్సాం రాష్ట్రానికి చెందిన దులాల్ సాయికియా గత సంవత్స రం నగరానికి వలస వచ్చి సెక్యూరిటీ ఏజెన్సీలో పని చేసుకుంటూ గుండ్ల పోచంపల్లిలో నివాసముం టున్నాడు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తన స్నేహితు డైన పరన్‌బోరన్ తమ ఇంటికి రావాల్సిందిగా సాయికియాను ఆహ్వానించాడు. ఈ క్రమంలో పరన్‌బోరన్ శివరాత్రి పూజలు పూర్తైనా తన స్నేహితుడు సాయి ఇంటికి రాకపోవడంతో రాత్రి 9గంటల సమయంలో అందరు నిద్రకు ఉపక్రమించారు. అదే రోజు రాత్రి కొద్ది సేపటి తరువాత సాయిని కండ్లకోయ ఇండి యన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద మేడ్చల్ వైపు నుంచి సుచిత్రకు వెళ్తున్న టీఎస్09ఈఏ9747 నెంబర్‌తో ఉన్న తెలుపు రంగు కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడని సెక్యూరిటీ ఏజెన్సీలో పని చేస్తున్న శ్రీనివాస్ సాయి స్నేహితుడైన పరన్‌బోరన్‌కు ఫోన్‌లో తెలిపాడు. ఈ మేరకు పరన్‌బోరన్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో కుస్తీ పోటీలు



కుస్తీ పోటీలను ప్రారంభించిన దేవర శ్రీనివాస్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త : చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గుడిమల్కాపూర్ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో దేవర కరుణాకర్ మెమోరియల్ సౌజన్యంతో హింధూవాహిని ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ హాజరై దివంగత నేత దేవర కరుణాకర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుస్తీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వాని ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడుకూడా హింధూవాహిని ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి చత్రపతి శివాజీ కేసరి టైటిల్‌ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హింధూవాహిని గోల్కొండ బాగ్ అధ్యక్షులు గోవర్ధన్ బిజెపి నాయకులు సుధాకర్ యాదవ్, సందేశ్ యాదవ్, అశ్విన్ మోదీ, వినోద్, ప్రభు పూజారి, వెంకటేష్ సాగర్ మల్లయోదులు పాల్గొన్నారు.

## యూనియన్ అధ్యక్షుడిని స్మానించిన కంపెనీ కార్మికులు



కంపెనీ యాజమాన్యం, కార్మికులతో యూనియన్ అధ్యక్షుడు కె.ఎం ప్రతాప్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు 2022 నుంచి 2024వరకు నూతన వేతన ఒప్పందానికి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి అమలు చేయడంలో ముఖ్య భూమికను పోషించిన యూనియన్ అధ్యక్షుడు కె.ఎం ప్రతాప్‌ను ఆదివారం కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ వేతన ఒప్పందంలో ప్రతి కార్మికుడికి రూ.35వేల నుంచి 40వేల జీతం, కార్మికుల పిల్లలు చదువులో 85శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించినవారికి స్కాలర్‌షిప్,కార్మికుల పదవీ విరమణ సమయంలో అదనంగా లక్ష రూపాయలు బోనస్‌గా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులుకె.ఎం ప్రతాప్‌కు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి.విశాల్‌గౌడ్, కంపెనీ ప్రధాన కార్యదర్శి శాంతారావు, ఉపాధ్యక్షుడు రాచందర్, శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి జయన్న, కార్యదర్శి సురేష్, కంపెనీ యూనియన్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని యువకుడు మృతి

నాంపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలో చందానగర్ లింగంపల్లి రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతిచెందాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు తెలిపిన వివరాల్లోకి ప్రకారం ... చందానగర్ లింగంపల్లి రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్ల నంబరు 161/18-20 వద్ద డౌన్‌లైన్‌లో శనివారం సాయంత్రం 5గంటల సమయంలో వేగంగా వస్తున్న రైలును గమనించక పట్టాలు దాటుతున్న యువకుడిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొనగా తీవ్రగాయాలు రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 45-50 సంవత్సరాలు. ఎత్తు 5.5 అడుగులు, గుండ్రనిముఖం, నలుపుతెలుపు జుట్టు, రిబ్స్‌కు ఎడమవైపు పుట్టుమచ్చ, ఎడమచేతిమీద స్వరస్వతి పచ్చబొట్టు ఉంది. నీలి ఆకాశరంగు చార ఫుల్‌షర్టు, నల్లరంగు ప్యాంటు, నీలంరంగు డ్రాయర్ ధరించి ఉన్నాడు. మృతదేహానికి పంచనామా చేసి, కేసు నమోదుచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచారు. మృతుల సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్‌పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238లో లేదా హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు మొబైల్ నంబరు 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

**రైలుఢీకొని వృద్ధుడు మృతి..** నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలో రైలుపట్టాలు దాటుతుండగా రైలుఢీకొని ఒక గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన దుర్ఘటన ఆదివారం మధ్యాహ్నం 1.45గంటలకు చోటుచేసుకుంది. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ పి.నరసింహారావు తెలిపిన వివరాల్లోకి ప్రకారం... హైటెక్‌సిటీ హఫీజ్‌పేట రైల్వేస్టేషన్ మధ్య కిలోమీటర్ల నంబరు 168/35-37 వద్ద అప్‌లైన్‌లో వేగంగా వస్తున్న గుర్తుతెలియని రైలు గమనించకుం డా పట్టాలు దాటుతున్న వృద్ధుడుని ప్రమాదవశాత్తు రైలుఢీకొని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 40-45 సంవత్సరాలు. ఎత్తు 5.5 అడుగులు, కోలముఖం, నలుపు జుట్టు, గోధుమరంగు రెడీమేడ్ ఫుల్‌హ్యాండ్స్ షర్టు, నల్లరంగు ప్యాంటు, నీలంరంగు డ్రాయర్ ధరించి ఉన్నాడు. జేబులో గోధుమరంగు పర్సు లభించింది. మృతదేహానికి పంచనామా చేసి, కేసు నమోదుచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచారు. మృతుడి సంబంధీకులు పూర్తి వివరాలకు నాంపల్లి హైదరాబాద్ జీఆర్‌పి ఫోన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ పి.నరసింహారావు మొబైల్ నంబరు 9000394635లో సంప్రదించవచ్చును.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



వివేకానందగనర్ చత్రపతి శివాజీ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న సీనియర్ నాయకులు వడ్డెపల్లిరాజు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: భారత్ మాతాకిజై ఆదివారం ఉదయం 10గంటల 30నిమిషాలకు శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ శివాజీ విగ్రహం దగ్గర మేడ్చల్ అర్బన్‌జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డేపల్లి రాజన్న, కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ నియోజకవర్గ కన్వీనర్ డాకయ్య అలాగే సీనియర్ నాయకులు సునీల్ రెడ్డి ,ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే వడ్డేపల్లి రాజన్న అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా సభ్యులు సుదర్శన్ ముదిరాజ్ మోహన్ అర్బన్‌జిల్లా సభ్యులు సుదర్శన్ ముదిరాజ్ మోహన్ గౌడ్ గంగాధర్‌అలాగే అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయ్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, వెంకటరెడ్డి, శ్రావణ్, కృష్ణ శర్మ, సిరికి శ్రీనివాస్, సాయి చంద్, అంకిత్, రామకృష్ణ, జితేందర్, దత్తాత్రేయ, ప్రసాద్, సత్యనారాయణ, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## క్రీడల్లో నేటి యువత భాగస్వాములు కావాలి: మంత్రి తలసాని



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తూ బ్యాటింగ్ చేస్తున్న మంత్రి తలసాని

బేగంపేట ఫిబ్రవరి 19,ప్రభాతవార్త : క్రీడల్లో నేటి యువత భాగస్వాములు కావాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని ఓల్డ్ గ్యాస్ మండీ గ్రౌండ్‌లో శ్రీగణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలను మంత్రి తలసాని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పోటీల నిర్వాహకులు వినాయక్, వినోద్, సుశీల్, వినయ్ కుమార్‌లను మంత్రి అభినందించారు. మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా గౌడ్ నాయకులు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## మృత్యుంజయేశ్వరుడికి అన్నపూజా కార్యక్రమం



దేవాలయంలో అన్నప్రసాదాలను స్వీకరిస్తున్న భక్తులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బజరంగ్ హిల్స్ భక్త కార్యసిద్ధి హనుమాన్ దేవస్థానంలో ఆదివారం మృత్యుంజయేశ్వరుడికి అన్నపూజా కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామానుజ యాగ్నిక పీఠం అధ్యక్షుడు గోవర్ధన ప్రవీణ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో యాగశాల ప్రారంభం



యాగశాలను ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : పాతబస్తీ లాల్‌దర్వాజ పూల్‌బాగ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన యాగశాలను చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముప్పిడి సీతారాం రెడ్డి ప్రారంభించారు. ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులు కందాల మోహనాచార్యులు మంత్రోచ్చరణ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సీతారాం రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ బాసెట్టి లెనిన్‌బాబు దాతలు ప్రభాకర్, రాణి దంపతులతో కలిసి యాగశాలకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నోముల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు సరాబు లక్ష్మణ్ గుప్త, లింగాల యాదగిరి, కె.శారద, వెంకటేశ్వర రావు, బి.మహేందర్, శివ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు



అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహా శివరాత్రి వేడుకలను జరుపుకున్నారు. బస్తీ కమిటి ఆధ్వర్యంలో ఏడాది పాటు అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం పూలమాలలు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ విద్యాశాఖఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, స్థానిక బస్తీ వాసులు అనిల్‌కుమార్, కొండ రవీందర్, ఎస్.వెంకటేష్, మహేష్‌గౌడ్, ఆనంద్ మురళీ, యాదగిరి, నవీన్ బాబు, వేణు, రాజేష్, టి.యాదగిరి, రాజు, అశోక్, నర్సింగ్, నవీన్, రవి, అన్వర్, జబ్బార్, బబ్లు తదితరులు పాల్గొన్నారు

## శివాజీ మహారాజ్ జయంతి శోభయాత్ర



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభయాత్రలో పాల్గొన్న కార్పోరేటర్ జి.శంకర్‌యాదవ్, బిజెపి ప్రధాన కార్యదర్శి టి.ఉమామహేందర్‌లు

బేగంబజార్, ఫిబ్రవరి 19ప్రభాతవార్త:ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిన్ని పురస్కరించుకుని శోభయాత్రను నిర్వహించారు. ఈ శోభయాత్రలో జీహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్ గొంటిశంకర్‌యాదవ్, గోల్కొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి టి.ఉమామహేందర్, గోల్కొండ జిల్లా యువమోర్చ అధ్యక్షులు నితిన్‌లను పాల్గొన్నారు. ఈసందర్బంగా వారిని శాలువ కప్పి సన్మానించారు.

**బేగంబజార్..** ఛత్రపతి మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శివాజీ మహారాజ్ మరాఠ నవయుక మండల్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, సిటి కార్యదర్శి సూర్యా శుక్లా, శ్రీనివాస్‌గుప్త, రవికాంత్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# విద్యుత్ ఉండని ప్రాంతాలు

**దుండిగల్..** విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి డి.పోచంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో సోమవారం విద్యుత్ ఉండదని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ గండిమైసమ్మ, ఇండోఫాబ్, ఎమ్మెల్లార్, ఇండియన్ ఆయిల్ ఫీడర్ల పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తా, ఆంధ్రాబ్యాంక్ వెనుక ప్రాంతం, ప్రగతి పాఠశాల, పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయాల పరిసర ప్రాంతాలు, సర్వే నెంబర్ 120కాలనీలు, ఎంఎల్ఆర్ కళాశాల, మేడ్చల్ ప్రధాన రహదారి తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. కావున వినియోగ దారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

**నిజాంపేట్..** 11కేవీ పంచవటి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించుటకై సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ పరిధిలోని శ్రీకృష్ణ గార్డెన్, గోదావరి కట్స్, సాయివిలేజ్, సాయికీర్తి ఎన్‌క్లేవ్, టీవీఎస్ షోరూం, గోశాల డీటీఆర్, కోతుల విగ్రహం, ప్రగతి పాఠశాల, ఎన్టీఆర్ పార్కు, 410డీటీఆర్, బచ్‌పన్ పాఠశాల, మధురానగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ ఉండదు. అదే విధంగా 33/11కేవీ ప్రశాంతిహిల్స్, నిజాంపేట్ సబ్‌స్టేషన్ పరిధిలో ప్రశాంతిహిల్స్ కాలనీ, బృందావన్ కాలనీ, మధురానగర్ ఫేజ్3 ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, బండారు లేఅవుట్ రోడ్డు నెం4బి, 5బి, 5సి, 6బి, 6సి, 7బి, 7సి, 8బి, 8సి, 9, 10, జర్నలిస్టు కాలనీ తదతర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. 11కేవీ మల్లంపేట్ ఫీడర్ పరిధిలో రెయిన్ బో కాలనీ, ప్రణీత్‌జనీత్, సిల్వర్ ఓక్స్ పాఠశాల వెనుక ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, కేఆర్‌సీఆర్ కాలనీలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

**జీడిమెట్ల..** 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ ఆటోస్టాండ్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా సోమవారం విద్యుత్ ఉండదని విద్యుత్ అధికారులు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్ చివరి బస్టాప్, గంపల బస్తీ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ ఉండదుని, కావున వినియోగదారులు గమని ంచి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి బాదాకరం

### డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి చాలా బాదాకరమని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మృతి విషాయాన్ని తెలుసుకున్న వారు హుటాహుటిన సాయన్న నివాసానికి వెళ్లారు. సాయన్న పార్ధవదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయన్న ప్రజా నాయకుడు ఎల్లప్పుడు ప్రజాసేవలోనే ఉండే వారని ఆయన మరణం తమను ఎంతో కలిచి వేసిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

## 18 మంది లబ్ధిదారులకు పది లక్షలకు పైగా చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: గోల్నాకలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గంలోని 18 మంది లబ్ధిదారులకు 10,83,500 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజలను బాగా చూసే మంచినాయకుడని, పేద ప్రజల కష్టాలు కెసిఆర్‌కు తెలిసినంతగా మరేవ్వరికి తెలియదని స్పష్టం చేశారు. ఆయన ప్రతి ఒక్కరి కోసం ఆనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం కోసం సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయాన్ని కెసిఆర్ అందిస్తున్నారని చెప్పారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సిఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిందే



సతీష్ చందర్, ఆయన భార్యను అరెస్టు చేసి పోలీస్ వ్యాన్ ఎక్కించిన పోలీసులు

సైఫాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:డా. బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిందంటే మనుస్మృతి దగ్ధమైనట్లేనని ప్రముఖ సంపాదకులు సతీష్‌చందర్ చెప్పారు. ప్రతి ఏడాది జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామంటే రాజ్యాంగం అమలు జరుగుతున్నదని ఇక మనుస్మృతి లేదని ఆయన స్పష్టం చేశారు. స్వేచ్ఛ జెఎసి ఆధ్వర్యంలో ఆదివారం సామ్రాట్ కాంప్లెక్స్‌లోని శాంతి చక్ర కార్యాలయంలో 'భారత రాజ్యాంగం వర్సెస్ మనుస్మృతి' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గౌతమ బుద్ధుడు నడియాడిన భారతదేశంలోనే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, మేజారిటి ప్రజల కోసం, స్త్రీ, పురుషలు, అందరి కోసం ఆయన రాజ్యాంగాన్ని రచించారే తప్పా ఏ ఒక్కరి కోసమే కాదని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాజ్యాంగంపైనే ప్రమాణస్వీకారం చేసివచ్చారు కాబట్టి రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నవారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, ప్రజా కవి జయరాజు, స్వేచ్ఛ జెఎసి ప్రతినిధి రమేష్, బిసి నాయకుడు జనార్ధన్ తదితరులు ప్రసంగించారు.

**సతీష్‌చందర్, జయరాజు అరెస్టు..** సదస్సు అనంతరం సభికులు, అతిధులు కార్యాలయం నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళతారనే సమాచారం పోలీసులకు తెలియడంతో వారిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఎంత చెప్పినా పోలీసులు వినకుండా అందరిని పోలీసు వ్యాన్‌లలో ఎక్కించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వారు నినాదాలు చేశారు. సిఎం కెసిఆర్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో కొంతసేపు ఉద్రికత్త అక్కడ ఏర్పడింది.

## గౌండ్ల మఠంలో మహా అన్నదానం



అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 19ప్రభాతవార్త: పురానాపూల్‌లోని శ్రీ సురా భాండేశ్వర గౌండ్ల మఠంలో మహా శివరాత్రి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా అర్ధరాత్రి అగ్నిగుండాలు, కళ్యాణ మహోత్సవం, జాగరణ జరిగాయి. ఆదివారం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ధర్మకర్తల పాలకమండలి అధ్యక్షులు గొడిశాల నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త నవీన్‌కుమార్‌గౌడ్, ముఖ్య సలహాదారులు నిర్మల నీలకంఠగౌడ్, ఉపాధ్యక్షులు జి.యజ్ఞేశ్వర్‌గౌడ్, కె.ప్రవీణ్‌కుమార్‌గౌడ్, బి.శ్రీనివాసులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి రెడ్‌క్రాస్ ఎన్నికలను రద్దు చేయాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ ఎన్నికల్లో జరుగుతున్న అవకతవకలు ప్రశ్నించినందుకు కుట్రపూరితంగా తమ ఓటు హక్కును తొలగించడాని న్ తీవ్రంగా ఖండిస్తున్నామని పాలక మండలి సభ్యులు ఎం.దామోదర్‌రెడ్డి, జి.ఆంజనేయులు, కె.వెంకన్నబాబు చెప్పారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 23న జరగనున్న రంగారెడ్డి జిల్లా రెడ్‌క్రాస్ ఎన్నికలను తక్షణమే రద్దు చేయాలని వారు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

### శివాజీ జయంతిని పురస్కరించుకుని ర్యాలీ



శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న జి.రామన్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఛత్రపతి శివాజీ 391వ జయంతిని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లో బిజెపి, హిందూవాహని, బజరంగ్‌దళ్ కార్యకర్తలు పలు ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించారు. హిమాయత్‌నగర్, విఠల్‌వాడి, నారాయణగూడ, కేశవ మెమోరియల్ స్కూల్ తదితర ప్రాంతాలలో ఈ ర్యాలీ పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్ మాట్లాడుతూ శివాజీ గోప్పతనం, వీరత్వం, ధైర్య సాహసాలు గురించి ప్రస్తావించారు. శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మల్లేష్, నర్సింగ్‌గౌడ్, భాను ప్రకాష్, శ్రీనివాస్, భవరత్ తదితదరులు పాల్గొన్నారు.

### ఆలయంలో కొలువుదీరిన పరమ శివుడు



చార్మినార్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో శనివారం రాత్రి శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు శ్రీ పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిరం కమిటీ కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్, తరుణ్‌కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు.

### దేవాలయంలో అన్నదానం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : రహీంపుర శంకర్ జి హనుమాన్ దేవాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు జాగరణను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తాను దేవాలయ కమిటీ చైర్మన్ నరేష్‌గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నందీశ్వర ఆలయంలో ఘనంగా శివపార్వతుల కల్యాణ వేడుక



నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి, కార్పోరేటర్ పన్నాల

తార్నాక, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మల్లాపూర్‌లోని నందీశ్వర ఆలయంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే బేతిసుభాస్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణం కోసం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు పీఆర్ నాగరాజు, శ్రీహరి, సుదర్శన్, సిహెచ్ మల్లేష్, వాసుదేవ గౌడ్, శ్యాంసుందర్, పీఆర్ ప్రవీణ్‌తో పాటు స్థానికుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌలిపురాలో ఛత్రపతి జయంతి వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**చార్మినార్..** పాతబస్తీ గౌలిపురాలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు జగిగాయి. ఈ కార్యక్రమంలో యాకుత్‌పురా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సామ సుందర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడని కొనియాడారు. ఉప్పుగూడ ఛత్రపతి యువజన సమితి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న యూత్ అసోసియేషన్ ప్రతినిధులు

**చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రినాక చౌరస్తాలో ఆలయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు సి.విజయ్ కుమార్, నికాంత్, కార్తిక్ చారి, ప్రశాంత్, అమర్‌నాథ్, కె.సాయి కుమార్, కిరణ్, భాస్కర్, సత్యనారాయణ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన చిన్నారుల ప్రపంచయాత్ర నృత్యకేళి



చిన్నారుల యాత్ర సంగీత నృత్యప్రదర్శనలో దృశ్యం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఖైరతాబాద్, బేగంపేటలలోని ద లెర్నింగ్ అంబ్రెల్లా స్కూల్-ప్రీ స్కూల్, డేకేర్ పాఠశాలల వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలకు చెందిన 230మందికిపైగా చిన్నారులు యాత్ర శీర్షికన ప్రపంచంలోని ఆయా దేశదేశాల సంస్కృతి, సంప్రదాయం, కళలను తెలియజేస్తూ సంగీత నృత్యరూపంలో అద్భుతంగా కళ్ళకుకటుదూ ప్రదర్శించిన నృత్యకేళి అంబరాన్నంటి హాజరైన చిన్నారుల తల్లిదండ్రులు, అశేష ప్రేక్షకులను ఉర్రూతలూగించి, మంత్రముగ్ధులను చేసి ఎంతగానో ఆహ్లాదంతో అబురపరిచారు. ఈ ప్రదర్శనలతోపాటు ఎల్ఈడి డ్యాన్స్, స్కూల్ బ్యాండ్ ప్రదర్శన, భారతీయ సైనికులకు వందనాలు, అన్ని తరగతుల చిన్నారుల ఫైనల్‌వాక్, అవార్డు, గ్రాడ్యుయేషన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగి ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ రూపాల్‌సాగి, వైస్‌ప్రిన్సిపాల్ రాధికరాజ్ తదితరులు పాల్గొని చిన్నారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి ఎంతగానో అభినందించి శుభాశీస్సులు అందజేశారు.

## ముగ్ధమనోహరంగా డోయల్‌ఝా భారతనాట్యం



డోయల్‌ఝా భరతనాట్య ప్రదర్శనలో దృశ్యం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ వైష్ణవి నాట్యసెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో ప్రఖ్యాత నాట్యగురువులు డా. రాజేశ్వరి సాయినాథ్, డా. వైష్ణవి సాయినాథ్‌ల శిష్యురాలు డోయల్‌ఝా భరతనాట్య ఆరంగేట్రం నేత్రపర్వంగా ముగ్ధమనోహరంగా జరిగింది. ఝా లండన్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి ఎకొనమిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్‌లో బంగారు పతకం సాధించినా భారతీయ శాస్త్రీయ నృత్యంపై అభిరుచి అనురక్తితో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన గురువుల వద్ద భరతనాట్యాన్ని సంపూర్ణంగా అభ్యసించి నేడు ఆరంగేట్రం కావించడం విశేషం యువతకు స్ఫూర్తిదాయకం. డోయల్‌ఝా ముందుగా తన భరతనాట్య ఆరంగేట్రంను ఆదితాళంలో సంప్రదాయ పుష్పాంజలి-అలరిప్పు అంశాలతో ప్రారంభించి సవేరిరాగం రూపకతాళంలో జతిస్వరం, వర్ణం, అన్నమయ్య కీర్తన క్రితి, ఆదితాళంలో తిల్లానా తదితర అంశాలను ప్రత్యేకించి పదముద్రికలతో ప్రదర్శించే సింహానందిని అంశాన్ని శృతి లయబద్ధంగా, అద్భుత ముఖకవళికలు, హావభావాలను ప్రదర్శిస్తూ నర్తించి అశేష ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య విశేష ప్రసంశలు, శుభాశీస్సులు అందుకుంది. గురువు రాజేశ్వరి సాయినాథ్ నట్టువాంగం; జొన్నలగడ్డ శ్రీరామ్ గాత్రం; కె.శ్రీనివాసరావు మృదంగం; చందర్‌రావు వయోలిన్; వెంకటేష్ వేణువు; డా. శ్రీకాంత్ తబలతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.


**IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S.NO.632 OF 2021**

**Between :**
H Venkat Rao, S/o.H.Narayana Rao, Age: 42 Years, Occ: Assistant Director (H&T) Department, R/o.H.No.13-3-755/A, Laxmi Nagar Colony, Jiyaguda, Hyderabad-06. **...Plaintiff**

**AND**

M/s. SS Corp, Represented by its Porprietor Mr.Syed Azaan Ali, S/o. Syed Saroz Inyathullah, Age: 25 Years, Occ: Business, R/o.H.No.158, Road No.73, Phase-III, TV-5 Line, Jubilee Hills, Shaikpet, Film Nagar, Hyderabad-96, O/o. 2nd Floor, Plot No.51, Survey No.202, New Lanco Hills, Hydeerabad-89. **...Defendant.**

**NOITCE**

Please take notice that the Plaintiff herein has filed the above Suit for recovery of amount of Rs.29,33,987/-. The above Suit is posted to 1.3.2023. Any person/ persons having any objection or claim in respect of Suit, may approach the Hon'ble Court in person or thorugh Advocate, on 1.3.2023 at 10.30 AM, failing which the Suit will be decided ex-parte.

(By Order of the Court)
**Sd/- (SK.AHMED SHAREEF)**
**T.SHAM KUMAR**
Advocates
1-9-1088/69-71, F.No.104, Yashasree Apartments, Vidya Nagar, Hyderabad-44, **Ph:9949218284**

**IN THE COURT OF THE HON'BLE VTH SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S.No. 975 of 2015**

BETWEEN:
**P. Narasimhulu Yadav ...Plaintiff**
AND
**Smt. Meenabhai and another ...Defendant/s**

To,
**Smt. K.Eshwari Bhai,** W/o Late K. Jangoji, aged about 40 years, Occ: House Hold, R/o H.No.1-7-1002/45/A, Ramnagar, Hyderabad.

Please take notice that the above named Plaintiff filed an Original Suit Vide O.S.No.975 of 2015, Before the Hon'ble Vth Senior Civil Judge, City Civil Court, At Hyderabad, the notice issued to you through the Court as well as by post was returned unserved. Hence the Hon'ble Vth Senior Civil Judge, City Civil Court, At Hyderabad ordered substitute service by way of paper publication vide orders dt.13.02.2023, the case is now posted on dated: 02.03.2023 for your appearance. You are therefore, called upon to appear in the O.S.No.975 of 2015 at the Hon'ble Vth Senior Civil Judge, City Civil Court, at Hyderabad on dated: 02.03.2023 at 10.30 a.m. either in person or through an advocate. Otherwise the case will be heard and decided as ex-parte in your absence.

//BY ORDER OF THE COURT//
**P. ACHUT RAMA SHASTRY**
**Advocate**
Office at: H.No.10-389/2A, Satyaraghavendra Colony, Malkajgiri, Hyderabad. Landline: 040-27059840, **Mobile No.9000009840**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATORERRAGADDA AT HYDERABAD SOUTH**
**Dy. Registrar of Chits/ Arbitrator**
**ABR. CF. No. 292 OF 2022**

**BETWEEN:**
**M/S ANG CHIT FUND PVT. LTD.,** Ameerpet, Hyderabad. Represented by its Foreman/ Managing Director, Sri U. Gopala Krishna, S/o Gangaiah. Hyd. ..... **Disputant**

**AND**

1. M/S V G BATTERIES, REP. BY PROPRIETOR: MR G RAJESH, S/O SRI G CHALAPATHI RAO, HNO:8-3-231/52/A1, SRI KRISHNA NAGAR, YOUSUF GUDA, HYDERABAD-500 045. R/O HNO: 8-2-613/75/0/362, ROAD NO: 11, UDAY NAGAR, BANJARA HILLS, HYDERABAD-500 034.
2. MR G CHALAPATHI RAO, S/O SRI G GIDDAIAH, TELEPHONE TECHNICIAN, STAFFNO: 9601, M/S BHARAT SANCHAR NIGAM LTD.,O/O THE TELEPHONE EXCHANGE, ROAD NO:66 & 68, JUBILEE HILLS, HYDERABAD-500 033. R/O HO: 8-2-613/75/0/362, NEAR POCHAMMA TEMPLE, UDAY NAGAR, ROAD NO:11, BANJARA HILLS, HYDERABAD-500 034.
3. MR G MAHESH, S/O SRI G ESHWARAPPA, JUNIOR ASSISTANT, EMP NO:2568930, O/O.THE ELECTRICAL ENGINEER(GENERAL) R&B, AC GUARDS, HYDERABAD-500 028. R/O HNO: 8-2-613/58/A, UDAY NAGAR, ROAD NO:11, BANJARA HILLS, HYDERABAD-500 034.
4. MR D SRIHARI, S/O SRI D PAPAIAH, OFFICE SUB-ORDINATE, EMPNO: 2514427, O/O THE COMMISSIONER AND DIRECTOR OF MUNICIPAL ADMINISTRATION, 640 KASANA, AC GUARDS, HYDERABAD-500 028. R/O HNO: 8-2-613/3, ROAD NO: 11, UDAY NAGAR, KHAIRATBAD, BANJARA HILLS, HYDERABAD-034.

**..OPPONENTS**

Please take notice that the Above dispute is filed against you forRecovery of **Rs. 1,90,312/-** (Rupees One Lakh Ninety Thousand Three Hundred Twelve only) and the same is posted to **24-03-2023** for your Appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Hyderabad South. Adj. to Bata Showroom, Erragadda, Hyderabad, At 3.00 P.M. if you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter willBe heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGIS-TRAR OF CHITS/ARBITRATOR)
**U. GOPALA KRISHNA**
Foreman / Managing Director
**M/S ANG Chit Fund Pvt. Ltd.**
Ameerpet, Hyderabad.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ERRAGADDA AT HYDERABAD SOUTH**
**Dy. Registrar of Chits/ Arbitrator**
**ABR. CF. No. 305 OF 2022**

**BETWEEN:**
**M/S ANG CHIT FUND PVT. LTD.,** Ameerpet, Hyderabad. Represented by its Foreman/ Managing Director, Sri U. Gopala Krishna, S/o Gangaiah. Hyd. ..... **Disputant**

**AND**

1. M/S SRI VENKATESWARA TRADERS, REP BY PROPRIETOR, MR A VENKATESWARLU, S/O SRI A MOHAN REDDY, PLOTNO: 1, SYNO:110, D POCHAMPALLY VILLAGE, M M DISTRICT, HYDERABAD-500 043. R/O HNO: 7-64/A/30, VILL ANO:30, STREET NO:4, OPP:LANE HERITAGE FRESH, DOLLAR HILLS, PRAGATHI NAGAR, KUKATPALLY, HYDERABAD-500 090.
2. MR M SUBRAHAMANYAM, S/O SRI M RAMAIAH, REP BY PROPRIETOR: M/S KARTHIKEI TRADERS, HNO: 7-2-470, SRT-249, 4THFLOOR, LINGAMAIAH GOUD ESTATE, SANATHNAGAR, HYDERABAD-500 018. R/O FLAT NO: 402, H & M SAI ESTATES, NEAR MARUTI WEIGH BRIDGE, SAI BABA NAGAR, KUKATPALLY, HYDERABAD-500 072.
3. MR CH GANESH GUPTHA, S/O SRI CH DHARMA LINGESWARA RAO, REP BY PROPRIETOR, M/S SSJ ENTERPRISES, HNO: 1-2-47, FLAT NO: 103, VINDHYA TOWERS, BESIDE EENADU BANK, NIZAMPET, HYDERABAD-500 085.
4. MR T SANTHOSH, S/O SRI T KRISHNA, REP BY PROPRIETOR: M/S DAKSHA ENTERPRISES, FLAT NO: 101, HNO:5-82/57, MYTHILY APARTMENTS COMPLEX, ROAD NO:2, VIVEKANANDA NAGAR COLONY, NEAR COMMUNITY HALL, KUKATPALLY, HYDERABAD-500 072. R/O PLOT NO: 121, 1ST FLOOR, BALA KRISHNA NAGAR, NEAR INDIAN GAS GODOWN, NAMRATA GAS AGENCY, KUKATPALLY, HYDERABAD-072.

**..OPPONENTS**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 7,55,775/-** (Rupees Seven Lakhs Fifty Five Thousand Seven Hundred Seventy Five only) and the same is Posted to **24-03-2023** for your Appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Hyderabad South. Adj. to Bata Showroom, Erragadda, Hyderabad, At 3.00 P.M. if you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will Be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGIS-TRAR OF CHITS/ARBITRATOR)
**U. GOPALA KRISHNA**
Foreman / Managing Director
**M/S ANG Chit Fund Pvt. Ltd.**
Ameerpet, Hyderabad.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ERRAGADDA AT HYDERABAD SOUTH**
**Dy. Registrar of Chits/ Arbitrator**
**ABR. CF. No. 79 OF 2022**

**BETWEEN:**
**M/S ANG CHIT FUND PVT. LTD.,** Ameerpet, Hyderabad. Represented by its Foreman/ Managing Director, Sri U. Gopala Krishna, S/o Gangaiah. Hyd. ..... **Disputant**

**AND**

1. M/S INDU MAYURI FOODS, PARTNER: MR N N V KRISHNA, S/O SRI N VARA PRASAD, HNO: 8-3-222/B/7/40&41, PLOT NO: 40 & 41, FLAT NO:201, GAYATHRI RESIDENCY, MADHURA NAGAR, S R NAGAR, HYDERABAD-500 038.
2. MR V V V VARA PRASAD, S/O SRI V KRISHNAIAH, HNO:4-51/L/75, PLOT NO:75, LUMBINI SLN SPRINGS, BESIDE BOTONICAL GARDENS, GACHIBOWLI, HYDERABAD-500 032.
3. MR N FIROZE CHOWDARY, S/O SRI N SEKHARA RAO, SENIOR SOFTWARE ENGINEER, ASSOCIATE IDNO: 575602, M/S TECH MAHINDRA LTD., PLOTNO: 22 TO 34, B-WING, TOWER-2, 5TH FLOOR, JUBILEE ENCLAVE, HITECH CITY, MADHAPUR, HYDERABAD-500 081. R/O HNO: 12-6-2/236/2, FLAT NO: 102, PAVANI'S RAGHAVENDRA TOWERS, BALAJI NAGAR, VIVEKNAGAR, KUKATPALLY, HYDERABAD-500 072.
4. MR M SAI VENKATA KISHORE, S/O SRI M RAMA KRISHNA RAO, SUB INSPECTOR OF POLICE, O/O INSPECTOR OF POLICE, PUNJAGUTTA POLICE STATION, PUNJAGUTTA, HYDERABAD-500 082. R/O FLAT NO: 401, HNO:12-7-134/16&17, PLOT-NO:16 & 17, SAI HEMADRI HEIGHTS, NEAR VASUNDHARA HOSPITAL, SRI HARI NAGAR, BALAJI NAGAR, MOOSAPET, HYDERABAD-500 018.
5. MR N N V KRISHNA, S/O SRI N VARA PRASAD, HNO:8-3-222/B/7/40&41, PLOT NO:40&41, FLAT NO:201, GAYATHRI RESIDENCY, MADHURA NAGAR, S R NAGAR, HYDERABAD-500 038.
6. MRS N INDIRA, W/O SRI N VARA PRASAD, HNO: 8-3-222/B/7/40&41, PLOT NO:40&41, FLAT NO:201, GAYATHRI RESIDENCY, MADHURA NAGAR, S R NAGAR, HYDERABAD-500 038.

**..OPPONENTS**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 3,38,222/-** (Rupees Three Lakhs Thirty Eight Thousand Two Hundred Twenty Two only) and the same is posted to **24-03-2023** for your Appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Hyderabad South. Adj. to Bata Showroom, Erragadda, Hyderabad, At 3.00 P.M. if you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will Be heard and decided exparte.

(BY ORDER OF THE DEPUTY REGIS-TRAR OF CHITS/ARBITRATOR)
**U. GOPALA KRISHNA**
Foreman / Managing Director
**M/S ANG Chit Fund Pvt. Ltd.**
Ameerpet, Hyderabad.

## ఘనంగా శివాజి జయంతి వేడుకలు



శివాజి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజి జయంతినిభూపేష్‌గుప్తానగర్‌లోని శ్రీనల్లపోచమ్మ దేవాలయ ప్రాంగణంలో మధు, రాజుగౌడ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎల్‌బినగర్‌ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అందోజు సత్యంచారి, నారగోని శ్రీనివాస్ యాదవ్, నరేష్ యాదవ్, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలను కాపాడటమే పోలీసుల కర్తవ్యం : డిసిపి రూపేష్



డిసిపి, ఎసిపిలను సన్మానిస్తున్న చెకొలేకార్ శ్రీనివాస్

**మలక్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** శాంతిభద్రతలను కాపాడటమే పోలీసుల కర్తవ్యమని సౌత్ జోన్ డిసిపి రూపేష్ పేర్కొన్నారు. సౌత్ జోన్ డిసిపిగా బాధ్యతలు చేపట్టిన రూపేష్‌ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా మలక్‌పేట ఎసిపిగా బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్‌ను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోలిస్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పాలు పండ్ల పంపిణీ



భక్తులకు పాలు పండ్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

**కుషాయిగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ సోలిస్ కంటి ఆసుపత్రి అధినేత నందనం పార్టీ రామాంజనేయులు ఆధ్వర్యంలో కీసరగుట్టలోని కీసర రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంచినీళ్లు, పాలు, అరటి పండ్లు, ఖర్జూరాలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సోలిస్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అత్యంత అభినందనీయమన్నారు. మానవ సేవయే మాధవసేవయేని ప్రజలకు తోచిన రీతిలో సహాయం చేయడమే లక్ష్యమని కార్యక్రమాన్ని నిర్వాహకులు రామాంజనేయులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరికపూడి గాంధీ, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్, నీటిపారుదల శాఖ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, కుషాయిగూడ ఏసిపి వెంకట్‌రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ సురేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్, హెల్త్ అడ్డా ఆసుపత్రి అధినేత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ అడుగు జాడల్లో అందరూ నడవాలి : సురేందర్‌రెడ్డి



శివాజీకి నివాళులర్పిస్తున్న సురేందర్‌రెడ్డి, రాధాధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** హిందూ హృదయ సామ్రాట్, హైందవ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వీరన్నగారి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. చత్రపతిశివాజీ జయంతి సందర్భంగా ఆర్‌కెపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్ 2లోని శివాజీ విగ్రహానికి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ పోరాటాలు, తెలివితేటలు, ఆయన వీరత్వం గురించి నేటి యువత తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి, బిజెపి నాయకులు ఓంకార్ యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో వివిధ పార్టీల నాయకుల చేరిక :యెల్మేటి



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని వెంకటాపూర్ అదే విధంగా జల్‌పల్లి మున్సిపాలిటీలోని కొత్తపేట్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి వైఎఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాలకు చెందిన మహేందర్, పాండు నాయక్, విజయ్, శ్రీశైలం యాదవ్, దేవరాజ్, వెంకటేశ్, కృష్ణ, యాదగిరి, రాజు, వినయ్, భారతమ్మ, అంజమ్మ, శశికళ, మంజు, లక్ష్మి తదితరులు కాంగ్రెస్ గూట్లోకి చేరారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బామ్, పార్టీ సీనియర్ నాయకులు వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఉమేష్, కిరణ్, ఆంజనేయులు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో శివాజీ మహరాజ్ విగ్రహాల ఆవిష్కరణ



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఆవిష్కరణ జరిగింది. కార్పొరేషన్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితాఇంద్రారెడ్డి చొరవతో సుందరీకరణ జరిగిన జిల్లెలగూడ సందచెరువుకట్టపై అదే విధంగా మీర్‌పేట్ మంత్రాల చెరువు సమీపంలోని శివాజీనగర్ కాలనీలో ఛత్రపతి శివాజీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివాజీ జయంతి సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి శివాజీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, టిఆర్‌ఎస్, బిజెపి ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పోరెడ్డి పద్మ భాస్కర్‌రెడ్డి, ధరంకార్ జ్యోతి కిశోర్, బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, గజ్జల రాంచందర్, వేముల నర్సింహ, ఇంద్రావత్ రవినాయక్, అక్కి మాధవి, జిల్లెల అరుణ ప్రభాకర్, ఎనుగుల అనిల్‌యాదవ్, కరుణానిధి,పసునూరి బిక్షపతి, భీంరాజ్, కో–ఆప్షన్ సభ్యులు రజాక్, పల్లె జంగయ్య, సేహలత, పార్టీ నాయకులు దిండు భూపేష్‌గౌడ్, గడ్డమీది లక్ష్మణ్, రామిడి నర్సిరెడ్డిలతో తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, పచ్చిపలుసు శ్రీరామచంద్రమూర్తి పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి



సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని భాష్యం విద్యాసంస్థల సిఇఓ చైతన్య, జడ్ఇఓ అంకమ్మరావులు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ భాష్యం లిటిల్ ఛాంప్స్ 10వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి కృషి చేస్తున్నామన్నారు. అత్యుత్తమ బోధనా సిబ్బందితో అధునాతన పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ చింతపంటి ప్రవీణ్, ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పల్లవి, భానుమతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి మహోత్సవం



పూజలు చేస్తున్న కార్పొరేటర్ అరుణ, భక్తులు

**సైదాబాద్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శివరాత్రిని పురస్కరించుకుని సైదాబాద్‌డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కరణ్‌బాగ్‌లోని మల్లన్న దేవాలయంలో, యాకుత్‌పురలోని సోమనాథ్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

**లక్ష్మినగర్‌లో...** ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏకాదశ రుద్రాభిషేకాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయపూజారి రత్నాజి శర్మ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వై.ఎస్.ఆర్.మూర్తి, కోశాధికారి సుబ్రమణ్యశాస్త్రి, ఆలయకమిటీ సభ్యులు ఓరుగంటి శ్రీరామ చంద్రమూర్తి, రామానుజరావు, రంగారావు, ప్రసాదరావు, సత్యప్రకాష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్‌సిఎస్ తుర్కయంజాల్ మేనేజింగ్ కమిటీ 3వ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న ఎఫ్ఎస్‌సిఎస్ పాలకవర్గ సభ్యులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఎఫ్ఎస్‌సిఎస్ తుర్కయంజాల్ మేనేజింగ్ కమిటీ 3వ వార్షికోత్సవం సందర్భంగా తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షులు డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య అధ్యక్షతన పాలకవర్గ సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, కొత్త రాంరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, కూతడి నర్సింగరావు,, చాపల యాదగిరి, కోండ్రు స్వప్న, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సీఈఓ వై.రాందాస్, సత్తయ్యలు పాల్గొని 3 సంవత్సరాలలో సంఘం సాధించిన అభివృద్ధిపై చర్చించారు. రాబోయే రోజుల్లో మరింత కృషి చేసి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ శివాజీ చౌక్‌వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి కిరణ్, అనిత, లలిత, గుడ్ల జ్ఞానేశ్వర్, బాలరాజ్, జగన్, అశోక్, దీపిక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం శివాజీ చత్రపతి



శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దేవిరెడ్డి, జక్కిడి

**మన్సూరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించికుని మన్సూరాబాద్ డివిజన్‌లోని జడ్జెస్ కాలనీలో ఉన్న శివాజీ విగ్రహానికి ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యానికి, దేశభక్తికి మారుపేరు చత్రపతి శివాజీ అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశానికి సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, టంగుటూరి నాగరాజు, జగదీష్‌యాదవ్, వేముల య్యాగౌడ్, రఘువీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**యువతకు ఆదర్శం: జక్కిడి...** జడ్జెస్ కాలనీలో ఉన్న శివాజీ విగ్రహానికి టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శివాజీ వీరత్వం గురించి బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా ఛండీ మహాయాగం



చండీ మహాయాగంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 2 కాలనీ లో శ్రీ రేణుక రాజేశ్వరి పీఠము జగన్మాత సేవలో మొల్కూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాన్యు రుద్ర సహిత నవ చండీ మహాయాగంలో 3వ రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అవతారంలో దర్శనమిచ్చారు. 3వరోజు జరిగిన మహాయాగంలో పూర్ణాహుతి కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రావణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు



ఆలయంలో ప్రత్యేకంగా దర్శనమిస్తున్న శివలింగం, అన్నదానం చేస్తున్న కాలనీ వాసులు..

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం నుండి మొదలుకొని మూడు రోజులు కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పండుగ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. కాలనీలోని ప్రజలందరు ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన,తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఆలయానికివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం సలహాదారులు రంపె చంద్రమౌళి, జగదీష్ చారి, అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్, కార్యదర్శి బుగ్గ ఉపేందర్, ఉపాధ్యక్షులు గ్యారల రమేష్, వెంకటేష్ చారి, రొయ్యల క్రిష్ణ, సింగం వెంకటేష్, నరేంద్రచారి, శ్యామల వెంకటేష్, మెతుకు ధన్‌రాజ్, రొయ్యల మహేష్, వంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



సేవాలాల్ మహారాజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 22వ వార్డు ఇందిరమ్మ కాలనీలో పరిధిలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను గోర్ నాయక్ అసోసియేషన్ వారు నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మద్దిమడుగు పీఠాధిపతులు కేతావత్ జయరాం గురుస్వామి, మాజీ కేంద్ర మంత్రివర్యులు బంజారా గాంధీ రవీంద్ర నాయక్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు కోసికే ఐలయ్య, రామవత్ కళ్యాణ్ నాయక్, మూడవత మంగ్ల నాయక్, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్ కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## శివాలయంలో గీత పూజలు

**ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్ శివాలయం, కీసర గుట్ట ఆలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణనాగేశ్వర్‌రావు సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా చేసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు ప్రభుత్వంనుంచి తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహా శివ రాత్రి సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, శివాలయం కమిటి సభ్యులు బూర్గుల రమేష్‌గౌడ్, దాసరి కృష్ణ, అమృతరావు, యుబి.చారి, మహంకాళి నరసింహ, వాసు, అశోక్‌చారి, ముద్దం శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, బాలు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో గుండెల్లో నిలిచిన ఛత్రపతి శివాజీ : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమానికి కృషిచేసిన ఛత్రపతి శివాజీమహారాజ్ ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకుండా చూసారని, మహిళల సంక్షేమానికి పాటు పడ్డారని ప్రశంసించారు. వ్యవసాయాన్ని మెరుగుపర్చడంతో పాటు అన్ని మతాలను ఆయన ప్రేమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కొంగర ప్రవీణ్, సురేందర్, జక్క మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జ్యోతిర్లింగాల ప్రదర్శన



కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం దిల్‌సుఖ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగాల ప్రదర్శన, మంచులింగ ప్రదర్శన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. జ్యోతిర్లింగాలను ముఖ్యఅతిథులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, గౌరవఅతిథులు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట అధ్యక్షుడు డాక్టర్ బి.విజయరంగా పాల్గొని ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా అతిథులను బ్రహ్మకుమారి ఈశ్వరయ్య ఇంచార్జ్ ప్రసన్న బృందం శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో న్యూమారుతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నోముల కృష్ణమూర్తిగౌడ్, పాల వెంకటరమణా రెడ్డి, గట్టు శీను, తిరుమల్‌రెడ్డి హాజరయ్యారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు



నివాళులర్పిస్తున్న ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ చేతన తదితరులు



శివాజీకి నివాళులర్పిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలుప్రాంతాల్లో చత్రపతి శివాజీ జయంతివేడుకలు ఘనంగా జరిగాయి. రామంతాపూర్ శివాజీయూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రధాన రహదారిలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రామంతాపూర్, హబ్సిగూడ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావ్, కక్కిరేణి చేతన, కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి మాట్లాడుతూ దేశంలోని యువత తమ నిత్య జీవితంలో శివాజీని ఆదర్శంగా తీసుకుని దేశ సంస్కృతికి గౌరవించాలని కోరారు. శివాజీ ఆశయాలను ప్రతిఒక్కరు ఆచరించాలని, దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. హిందువుల సమస్యలపై ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు తిండేరు హనుమంతరావు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహం నుంచి పలు కాలనీ మీదుగా ర్యాలీ నిర్వహించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజుయాదవ్, రాపోలు సాయినాద్, మాజీ అధ్యక్షుడు సి.హెచ్.హరీష్, కొతపల్లి రమేష్, జిల్లా శ్రీనివాస్, నగేష్‌గుప్త, సోమ శ్రీనివాస్, కులకర్ణి, నాగరాజు, యాదగిరి, సాగర్, జగదీష్, రోషన్, నీలకంఠ, బాలాచారి, అరవింద్, ప్రవీణ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నేతలు కాలేరు జైనవీన్, అకారపు అరుణ్, వల్లపు శ్రీకాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు : అందెల



శివాజీ జయంతిలో పాల్గొన్న శంకర్‌రెడ్డి, శ్రీరాములుయాదవ్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ తదితరులు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాగా శివాజీ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువమోర్చా నేతలు పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్‌లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 20వ తేదిన ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు బీరప్పగడ్డలోని హబ్సిగూడ ఎస్ఇ కార్యాలయంలో వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు హబ్సిగూడ డిఇ సాయిప్రసాద్, ఎడిఇ బాలకృష్ణ తెలిపారు. సమావేశానికి సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్,మెంబర్ టెక్నికల్, ఫైనాన్స్, కన్జూమర్ ఎఫైర్స్ తదితరులు హాజరువుతున్నారని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలతోపాటు, బిల్లులలో హెచ్చు తగ్గులు, తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని రావచ్చని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## హిందూ హృదయ సామ్రాట్ శివాజీ: చింతల అరుణ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు.మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరత మాత వీరపుత్రుడు చత్రపతి అని కొనియాడారు. చత్రపతి శివాజీ 393 జయంతి పురస్కరించుకొని నాగోల్ డివిజన్లో శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాలులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒసాధారణ సైనికుడి కొడుకుగా పుట్టి ఒంటరిగా తల్లి పెంపకంలో పెరిగి శత్రువుల పాలిట సింహస్వప్నమై విశాలహిందూ సామ్రాజ్యాన్నిస్థాపించిన మహా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్‌యాదవ్, దప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతిశివాజీ మహారాజ్‌కు నాయకుల ఘన నివాళులు



నివాళ్ళు అర్పిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



ఆర్.ఎన్.ఆర్.కాలనీలో నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో కుంట్లూరు రోడ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సంగి అశోక్, ఎర్ర ప్రేమ్, భరత్ పాల్గొన్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధి రవినారాయణరెడ్డి కాలనీ లో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఐ నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డిలు శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్ రెడ్డి, హరిసింగ్ నాయక్, వేణుగోపాల చారి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల రహిత కాలనీగా తీర్చిదిద్దుతా : రిజ్వాన్ ఖాన్



నూతనంగా ఎన్నికైన షిరిడినగర్ కమిటీ సభ్యులు

**కుషాయిగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** కాప్రాసర్కిల్ పరిధిలోని కాప్రాడివిజన్ ఎల్లారెడ్డిగూడ గ్రామం షిరిడినగర్ కాలనీలో నిర్వహించిన ఎన్నికల్లో రిజ్వాన్ ఖాన్ ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని కాలనీ వాసుల సహకారంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే క్రమంలో కృషి చేస్తానన్నారు. నూతన అధ్యక్షులుగా రిజ్వాన్‌ఖాన్, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులుగా గోవింద్, సత్తయ్య, విజయలక్ష్మి, శ్రీధర్, వెంకట్రాంరెడ్డి, కుశాల్, చెన్నారెడ్డి, వేణుగోపాల్ మోతిలాల్, రాములు యాదవ్, మౌలాలి ,సోమయ్యలు ఎన్నిక కాగా అనంతరం కాలనీలో గల సాయిబాబా మందిరంలో నూతన కమిటీ సమావేశంలో ఎం.చెన్నారెడ్డి, సత్తిరెడ్డి, స్వామి గౌడ్, బోడ బిక్షం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.